# ప్రభుత్వం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది



మలక్‌పేట పల్టన్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల



శ్రీపురం కాలనీ కమ్యూనిటీహాల్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీచేస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

సైదాబాద్, అక్టోబర్ 4 : ప్రభుత్వం దసరా, బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని మహిళలందరికీ చీరలను ఉచితంగా అందజేస్తుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. బుధవారం జీహెచ్‌ఎంసీ మలక్‌పేట యూడీసీ విభాగం ఆధ్వర్యంలో అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట పల్టన్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని బతుకమ్మ చీరల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలు, దసరా పండుగను మహిళలందరూ సంతోషంగా జరుపుకోవటానికి ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేస్తుందన్నారు. 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ రేషన్ కార్డులో పేరు కలిగి ఉన్న వారిందరికీ, అనేక రంగుల్లో ఆకర్షణీయమైన అందమైన నాణ్యత కలిగిన చీరలను అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మలక్‌పేట యూడీసీ విభాగం ప్రాజెక్టు అధికారి యుగంధర్, సీవో రవి, స్థానికులు లు పాల్గొన్నారు.

మలక్‌పేట, అక్టోబర్ 4 : పండుగలను సంతోషంగా జరుపుకోవాని సీఎం కేసీఆర్ అన్నివర్గాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీమధుసూదన్ రెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగకు చీరలను పంపిణీచేయటం సంతోషంగా ఉందన్నారు. బుధవారం శ్రీపురం కాలనీ కమ్యూనిటీ హాల్లో మహిళలకు కార్పొరేటర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ యూసీడీ మలక్‌పేట ఇన్‌చార్జి రామకృష్ణ, యూసీడీ విభాగం సిబ్బంది ఆండాలు, పద్మ, సంధ్య, శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండవరం వేణుగోపాల్‌రావు, కొండారెడ్డి, కృష్ణ, సంతోష్, కిరణ్, గుండవరం పద్మ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు అభినందనలు




ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను పొందిన లబ్ధిదారులను బుధవారం యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అభినందించారు. ప్రజలకు అనుమానాలు లేకుండా లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి యజమానులకే ఇంటి తాళాలు అందజేస్తుందని, పేదలకు సొంత ఇండ్లనే కల్పించటమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ ఐఎస్ సదన్, కుర్మగూడ డివిజన్ల అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, దర్శనం నర్సింగ్ రావు, కార్తీక్‌గౌడ్, హరినాథ్ పాల్గొన్నారు.

**- సైదాబాద్, అక్టోబర్ 4**



వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ ఆంగోతు అనితా నాయక్ **- మలక్‌పేట, అక్టోబర్ 4**

## సమస్యలు పరిష్కరిస్తున్నాం

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని నాంపల్లి ఎమ్మె ల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలు డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సకాలంలో పనులు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## యువకుడిపై దాడి.. నలుగురి అరెస్ట్

మాదన్నపేట, అక్టోబర్ 4 : ఓ యువకుడిపై కత్తితో దాడి చేసి గాయపరిచిన నలుగురిని అరెస్ట్ చేసిన ఘటన సంతోష్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ శివచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. రేదాన్ హోటల్ ప్రాంతానికి చెందిన ఇర్ఫాన్ మంగళవారం తన స్నేహితులు జాఫర్, అన్వర్, అహ్మద్‌తో కలిసి బాలాపూర్‌లోని బార్‌లో మద్యం సేవించారు. రాత్రి కుమార్‌వాడి ప్రాంతంలో ఉన్న ఓ స్వీట్ షాపు వద్దకు చేరుకున్నారు. తన సోదరుడి కుమార్తెను వేధింపులకు గురి చేయడంపై అక్కడే ఉన్న ఫైజన్, సైఫ్‌లు జాఫర్‌ను మందలించారు. గొడవలో ఇర్ఫాన్‌పై జునైద్, అహ్మద్ కత్తితో దాడికి పాలుపడ్డారు. గాయపడిన ఇర్ఫాన్‌ను స్నేహితులు ఒవైసీ దవాఖానలో చేర్పించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

# నాలుగున్నర కోట్లతో అభివృద్ధి పనులు

సైదాబాద్, అక్టోబర్ 4 : నాలుగున్నర కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన పనులను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల బుధవారం ప్రారంభించారు. అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలో పల్టన్, ప్రొఫెసర్స్ కాలనీ, సపోటాబాగ్, ముంతాజ్ కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ, బీటీ రోడ్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, తాగు, మురుగునీటి వ్యవస్థల ఆధునీకరణ పనులు, పుట్‌పాత్‌ల అభివృద్ధి పనులను కార్పొరేటర్ మినాజుద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జయంత్, యూసీడీ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్ రెడ్డి, సీవో రవి పాల్గొన్నారు.



అక్బర్‌బాగ్‌లో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల సూచించారు. మాధవనగర్ కాలనీలో జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సత్వరమే సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని, పుట్‌పాత్, పార్క్ అధునీకరణ పనులను మొదలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో మాదవనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివనారాయణ, ఉపాధ్యక్షులు జోగేశ్వరరావు, గిరి, కాలనీ కమిటీ ప్రతినిధులు కె. సుజాత, పుష్పలత, రాజశేఖర్, సుశీల, లత, ఆస్మాన్‌ఘడ్ జలమండలి డీజీఎం షీలారాణీ, మేనేజర్ అల్తాఫ్, జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్స్‌క్టర్ రాజ్‌కుమార్, సైదాబాద్ ఏసీపీ వెంకన్ననాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

### ఓపెన్ జిమ్ ప్రారంభం ..

అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని పల్టన్ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే బలాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ ఆరోగ్య పరిరక్షణకు జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌లను సద్వినియోగ పర్చుకుంటూ వాటిని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కార్యక్రమంలో అక్బర్‌బాగ్ కార్పొరేటర్ మినాజుద్దీన్, జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జయంత్, యూసీడీ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్ రెడ్డి, సీవో రవి పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



మాదన్నపేట, అక్టోబర్ 4 : కూతురు ఇంటికి బైలుదేరిన వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్నపేట వినయ్ నగర్‌లో ఉండే రాజమణి తల్లి బుచ్చమ్మ తన చిన్న కూతురు దగ్గరు వెళుతాను అనడంతో సోమవారం ఆటోలో డ్రైవర్‌కు బుచమ్మ ఇమ్లిబన్ వద్ద వదలమని పంపింది. సాయంత్రం మెయినాపేటలో ఉండే సోదరికి అమ్మ వచ్చిందా.. అడుగగా రాలేదు అనడంతో రాజమణి ఇమ్లిబన్‌లో వెతికింది. కనిపించక పోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతునట్లు పోలీసులు తెలిపారు.

## తాగుడుకు బానిసై..

మాదన్నపేట, అక్టోబర్ 4 : మద్యంకు బానిసై మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మాదన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ సునిల్ తెలిపిన వివరాల ప్రకారాం.. చంచల్‌గూడ డబుల్ బెడ్ రూంలో నివాసం ఉండే శాబాజ్ ఖాన్(21) మద్యంకు అలువాటు పడ్డాడు. మంగళవారం రాత్రి ఇంటికి వచ్చిన శాబాజ్ భోజనం చేసిన తర్వాత రూంలోకి వెళ్లి పడుకున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి ప్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ఈ విషయం పోలీసులకు తెలుపడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం



ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి , రాంచంద్రరెడ్డి

చార్మినార్, అక్టోబర్ 4 : ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం అని, రాజ్యాంగం అందించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని చార్మినార్, మలక్‌పేట్ నియోజకవర్గాల నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి , రాంచంద్రరెడ్డి తెలిపారు. బుధవారం సిటీ కాలేజీలో విద్యార్థులకు ఓటు హక్కుపై అధికారులు అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు వినియోగ అవకాశం కల్పించిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ స్కానర్, మొబైల్ యాప్‌ల ద్వారా ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ.. ఓటు హక్కుతో ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాంటి అవకాశాలను ప్రలోభాలకు గురికాకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రత్నప్రభాకర్, భాస్కర్, లతారాణి, శాంతి తిరుపతి,ఝూనీస్సిరాణి, జయ కాగడ, రవికుమార్ పాల్గొన్నారు.

## మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు



| కూరగాయలు | కిలో రూ. | కూరగాయలు | కిలో రూ. |
|---|---|---|---|
| ఆలుగడ్డ | 20 | సొరకాయ | 10 |
| టమాట | 16 | క్యాబేజ్ | 12 |
| వంకాయలు | 20 | క్యారట్ | 30 |
| బెండకాయ | 20 | క్యాలీఫ్లవర్ | 20 |
| మిర్చి | 30 | దొండ | 20 |
| గోకరకాయ | 20 | కీర | 25 |
| చిక్కుడు | 40 | దోసకాయ | 25 |
| బిన్నీస్ | 40 | క్యాప్సికమ్ | 34 |
| బీరకాయ | 20 | బీట్‌రూట్ | 20 |
| కాకరకాయ | 20 | | |

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు